క్లుప్తంగా

షెడ్యూల్ కులాల మహిళలకు ఉన్నతి రుణాలు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆమదాలవలస రూరల్: షెడ్యూల్ కులాల మహిళల జీవనోపాధులను మెరుగుపరుచుకోవడానికి ప్రభుత్వం ఉన్నతి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తుందని వెదుళ్లవలస సర్పంచ్ చిలకలపల్లి సురేష్ అన్నారు. వెదుళ్లవలస గ్రామంలో ఏపీఎం పైడి కూర్మారావు అధ్యక్షతన స్వయంశక్తి సంఘాల మహిళలకు రుణాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించుకోవడానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అతి తక్కువకు రుణాలను మంజూరు చేస్తోందన్నారు. సకాలంలో రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలన్నారు. క్లస్టర్ కోఆర్డినేటర్ సుభద్ర, వీవోఏ రమా పాల్గొన్నారు.

ఆహార యూనిట్లు ఏర్పాటు చేసుకోండి



సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు

సరుబుజ్జిలి: ప్రధానమంత్రి ఫార్మలైజేషన్‌ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ స్కీమ్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని మండల ఉపాధ్యక్షుడు జి.వి.శివానందమూర్తి అన్నారు. సింధువాడ సచివాలయంలో మహిళాసంఘాల సభ్యులు, నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు విధానంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఐకేపీ ఏపీఎం కమలకుమారి పాండ్యన్, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ పాల్గొన్నారు.

పౌష్టికాహారం ప్రదర్శన



పౌష్టికాహారాన్ని ప్రదర్శిస్తున్న సిబ్బంది

బూర్జ: పోషకాహార పదార్థాలపై అవగాహన పెంపొందించుకోవాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. బూర్జ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి గుత్తావల్లి ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ పి.రత్నం ఆధ్వర్యంలో తోటవాడ గ్రామ సచివాలయంలో పౌష్టికాహార స్టాల్‌ను శుక్రవారం ఏర్పాటు చేయగా చిరంజీవినాగ్ పరిశీలించారు. సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పదో తేదీలోగా ఈకేవైసీ పూర్తి

నరసన్నపేట: రైతులు ఈ నెల పదో తేదీలోగా ఈకేవైసీని పూర్తి చేసుకోవాలని నరసన్నపేట వ్యవసాయాధికారి కె.సునీత సూచించారు. చిక్కాలవలసలో వైఎస్సార్ పొలంబడి శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయంలో వ్యవసాయ మండలి సలహా సంఘ సమావేశం నిర్వహించారు. తెగుళ్లు, పురుగు మందుల వినియోగంపై అవగాహన కల్పించారు. మండలంలో ఇప్పటివరకూ 96 శాతం ఈ-క్రాప్ నమోదు నమోదు పూర్తయిందన్నారు.

కలిసికట్టుగా పనిచేద్దాం



మాట్లాడుతున్న రమేష్‌కుమార్

ఆమదాలవలస: వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అంతా కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని ఆ పార్టీ ఆమదాలవలస మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమదాలవలసలోని ఆయన గృహం వద్ద మున్సిపాలిటీలోని అన్నివార్డుల పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయం ఆసన్నమైందన్నారు. పార్టీ అధిష్ఠానం మేరకు పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు అందరం సిద్ధంగా ఉండాలని కోరారు. స్పీకర్ తమ్మినేని సీతారాం వెంటే నాయకులు, కార్యకర్తలు ఉండి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. సీఎం జగన్ ఆదేశాలకు లోబడి పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపిద్దామన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, సాదు కామేశ్వరరావు, మరాఠి వెంకటేష్, చింతాడ వెంకటరమణ, పార్టీ వార్డు ఇన్‌ఛార్జీలు, నాయకులు కూన రామకృష్ణ, బి.వి.రమణమూర్తి, పొన్నాడ చిన్నారావు, బి.సత్యాన్నారయణ, చెంచెల యర్రయ్య, మామిడి రమేష్, బొడ్డేపల్లి రవి కుమార్, బి.రాజు, ఎ.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

టి.కె.పురంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నేడు

ఎల్.ఎన్.పేట: తురకపేట గ్రామంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్.కాశీప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు వైద్య శిబిరం ప్రారంభమవుతోందని.. స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



పోలాకి: దీర్ఘాశిలో ఓపీ నమోదు చేస్తున్న సిబ్బంది



సరుబుజ్జిలి: మతలబుపేట గ్రామంలో కంటివైద్యపరీక్షలకు పర్యవేక్షిస్తున్న ప్రజాప్రతినిధులు



కొత్తూరు: గురండిలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: పర్లాంలో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న దృశ్యం

ఊరూరా సురక్ష-ఆరోగ్యానికి భరోసా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఊరూరా నిర్వహిస్తున్న సురక్ష వైద్య శిబిరాలతో తమకు ఆరోగ్య భరోసా చేకూరిందని జనం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్యులు రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. కొంతమందిని ఆస్పత్రులకు రిఫర్ చేశారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మెరుగైన వైద్యం



డాక్టర్లు మా ఊరు వచ్చి మంచి వైద్యం అందించారు. బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. గతంలో ఎప్పుడూ ఇంతమంది డాక్టర్లలు మా ఊరు రాలేదు. ఇప్పుడు చాలా ఆనందంగా ఉంది.

– హరినాన జానకమ్మ, గురండి, కొత్తూరు మండలం

కంటి అద్దాలు ఇస్తామన్నారు



కొన్ని నెలలుగా కంటి చూపు తగ్గింది. దసరా తరువాత ఆస్పత్రికి వెళ్లాలనుకున్నారు. ఇంతలోనే మా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి డాక్టర్లు కంటి పరీక్షలు చేశారు. 20 రోజుల్లో కంటి అద్దాలు ఇస్తామని డాక్టర్లు చెప్పారు. జగనన్నకు రుణపడి ఉంటాం

–రత్నాల సింహాచలం, బొత్తాడసింగి, ఎల్.ఎన్.పేట



బూర్జ: తోటవాడలో కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్



హిరమండలం: ఎం.ఎల్.పురంలో పిండి వంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: రామకృష్ణాపురంలో రోగులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది



ఆమదాలవలస రూరల్: కొర్లకోటలో రక్త పరీక్షల కోసం క్యూ కట్టిన రోగులు



నరసన్నపేట: కరగాంలో కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి



ఎల్.ఎన్.పేట: బొత్తాడసింగిలో వైద్యసిబ్బందితో కలిసి మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి: బందపల్లిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు ఎండయ్య, ఎంపీడీవో చంద్రకుమారి



పాతపట్నం: తిడ్డిమిలో వైద్య శిబిరంలో బుక్‌లెట్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి తదితరులు

సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యమే ధ్యేయం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: సంక్షేమం, అభివృద్ధితో పాటు ఆరోగ్య సమాజ స్థాపనే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేసిన అడుగులు సత్ఫలితాలు ఇచ్చాయని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ధర్మపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పాల్గొని మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శమన్నారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్, ఓపీ రిజిస్ట్రేషన్, ఐటీ రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సహాయకేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఇంటి వద్దే ఏడు రకాల పరీక్షలు చేసి హెల్త్ ప్రొఫైల్‌లో వివరాలను నమోదు చేసి కేస్ షీట్లను రూపొందించేలా చేయడం గొప్ప విషయమన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కల నెరవేరుతుందని చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, నాయకులు కిల్లాన సూర్యారావు, బాడాన సునీల్, గాడు నాగరాజు, ఎం.పాపారావు, పార్టీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి జయప్రతాప్ కుమార్, డీసీహెచ్‌ఎస్ సూర్యారావు పాల్గొన్నారు.

శివారు గ్రామాలకు సాగునీరు ఇవ్వండి

- మండల సమావేశంలో సభ్యుల విజ్ఞప్తి

పోలాకి: మండలంలోని శివారు గ్రామాలకు చెందిన ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ ముద్దాడ దమయంతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సుసరాం, బెలమర, బొద్దాం, రహిమానుపురం, రాజారాంపురం గ్రామాలకు తాగు, సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు అధికారులకు విన్నవించారు. జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య కలుగజేసుకుని శాఖల వారీగా సమీక్ష నిర్వహించి ముందుగా జల జీవన్ మిషన్‌లో శివారు గ్రామాలకు తాగునీరు అందేలా పనులు ప్రారంభించాలని సూచించారు. వంశధార సాగునీటికి అడ్డంకిగా ఉన్న ప్రధాన కారణాలు తెలుసుకునేందుకు నేరుగా అధికారులు, నాయకుల బృందం సుసరాం కాలువ వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. వీలైనంత త్వరలో పూడిక తీత చేపడతామని వంశధార ఏఈ శ్యామలరావు తెలిపారు. మండలపరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు, వైస్ ఎంపీపీలు తాతారావు, అప్పారావులతోపాటు ఎంపీడీవో ఉషశ్రీ, తహసీల్దార్ శ్రీరాములు, ఏవో చిరంజీవి పాల్గొన్నారు.

శివారు ఆయకట్టు పరిశీలన

శివారుప్రాంతాలకు సాగునీరు అందటం లేదని మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణచైతన్య స్పందించారు. వంశధార ఏఈ శ్యామలరావుతోపాటు నాయకులు, రైతులను వెంటపెట్టుకుని సాయంత్రం ఏడు గంటల సమయంలో సుసరాం చానల్ వద్దకు వెళ్లారు. అక్కడి సమస్యను స్థానిక సర్పంచ్ దుంపల ఆనందరావు అధికారుల సమక్షంలోనే వివరించారు. గత ప్రభుత్వ హయాంలో కాలువ పూడికతీత పనులు చేపట్టే విధానం సరిగా లేకపోవటం వలనే కాలువకు నీరందటం లేదన్న వాస్తవాన్ని గుర్తించి తక్షణం నీరందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు కృష్ణచైతన్య సూచించారు. ఎమ్మెల్యే కృష్ణదాస్ దృష్టిలో పెట్టి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.



సాగునీటి సమస్యపై అధికారులతో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

పాఠశాలకు ప్రింటర్ వితరణ



నడగాం స్కూల్లో ప్రింటర్‌ను ప్రారంభిస్తున్న లుకలాపు రవికుమార్

నరసన్నపేట: నడగాం ప్రాథమికోన్నత పాఠశాలకు వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లుకలాపు రవికుమార్, సర్పంచ్ శిల్పా మాధురి శుక్రవారం రూ.15 వేలు విలువైన కలర్ ప్రింటర్‌ను వితరణగా అందించారు. హెచ్‌ఎం వి.శ్రీదేవి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్దాన శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రాడ శ్రీను బాబు, లుకలాపు గోవింద, పీఎంసీ చైర్మన్ లుకలాపు తిరుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులు

- స్పీకర్ తమ్మినేని సీతారాం



శ్రీహరిపురంలో సంక్షేమాన్ని వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులు చోటుచేసుకున్నాయని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. రాధాకృష్ణాపురం, శ్రీహరిపురం, గోవిందపురం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు లబ్ధిపొందిన వారి కరపత్రాలను పంపిణీ చేశారు. సాంకేతికపరమైన కారణాలతో అర్హులైన లబ్ధిదారులు సంక్షేమానికి దూరం కాకుండా చూడాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. సచివాలయ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అభివృద్ధి, సంక్షేమ సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. సర్పంచ్ మెండేటి కూర్మారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురగుబెల్లి శ్రీనివాసరావు, సచివాలయం మండల కోఆర్డినేటర్ నిరంజన్, పార్టీ నాయకులు శ్యామ్‌సుందరరావు, రాజశేఖర్, రామకృష్ణ, సురవరపు గోవిందరావు, గురుగుబెల్లి ప్రభాకరరావు, గణేశ్వరరావు, కూటికుప్పల సన్యాసిరావు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

పొందూరు: తాడివలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తమ్మినైన రామచంద్రరావు జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాసరావు, ప్రసాదరావులు రెండు ఫ్యాన్లను వితరణగా అందించారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం జి.సాయికుమార్ ఉన్నారు.

జవాబుదారీతనం పెరిగింది

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



జలుమూరు: మాట్లాడుతున్న కృష్ణదాస్

జలుమూరు: ప్రజల ఇంటి వద్దకే సుపరిపాలన తెచ్చి.. పారదర్శకతకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో జవాబుదారీతనం పెంచారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. చల్లవానిపేటలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వలంటీర్ మరింత బాధ్యతగా పనిచేసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయంలో భాగస్వాములు కావాలన్నారు.

జాతీయ సర్వేల్లో వైఎస్సార్‌సీపీ ముందంజ

ఇటీవల జాతీయ సర్వేలు వెల్లడించిన ఫలితాల్లో వైఎస్సార్‌సీపీ 51 శాతం ఓట్లతో ముందంలో ఉండగా.. టీడీపి 34 శాతంతో అట్టడుగున ఉందన్నారు. ఈ నెల 11 నుంచి నాయకులు ఇంటింటికీ వచ్చి ప్రజలను కలుస్తారన్నారు. వలంటీర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. సమావేశంలో పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, మండల మహిళా అధ్యక్షురాలు జీవీ రమణి, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు పి.రాజప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు పి.భారతి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, సలహాదారు విఠలరావు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

సారవకోట: రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, వలంటీర్లతో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ముఖ్యమంత్రిగా కావాలని అనే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగున్నరేళ్ల ప్రజలకు చేసిన మంచిని ప్రచారం చేయాలన్నారు. పోలాకి, సారవకోట మండలాల జెడ్పీటీసీ సభ్యులు ధర్మాన కృష్ణచైతన్య, వరుదు నాగేశ్వరి, పార్టీ మండలాధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, సారవకోట పీఏసీఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకటరావు, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, సాగిపల్లి దండాశి తదితరులున్నారు.

ప్రజాసంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



వృద్ధురాలికి సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. జాడుపల్లి సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించారు. చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను పంపిణీ చేశారు. నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, మండల నాయకుడు బైపోతు ఉదయ్ కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, శశిభూషణరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, తాళాభత్తుల ప్రసాదరావు, జయమునిరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

మొజ్జాడ కుటుంబానికి స్పీకర్, ఎమ్మెల్యే పరామర్శ



మొజ్జాడ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సీతారాం, కృష్ణదాస్

జలుమూరు: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, అల్లాడ మాజీ సర్పంచ్ మొజ్జాడ సూర్యారావు గురువారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం ఉదయం గ్రామానికి చేరుకొని సూర్యారావు మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీ తీరని నష్టమన్నారు. అల్లాడ పీఏసీఎస్ అధ్యక్షులు శ్యామలరావుతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ వాన గోపి, మండల సలహాదారు పైడి విఠలరావు, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు రాజప్పలనాయుడు, ధర్మాన జగన్ కూడా పరామర్శలో ఉన్నారు.

జిల్లేడు ద్రావణం తయారీపై అవగాహన

కొత్తూరు: జిల్లేడు ద్రావణంతో చీడపీడలను నివారించవచ్చునని ప్రకృతి వ్యవసాయం మండల యూనిట్ ఇన్‌ఛార్జి జనార్దనరావు అన్నారు. కడుము గ్రామంలో జిల్లేడు ద్రావణం తయారీపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ ద్రావణాన్ని వరి పంటలో వినియోగించడం వలన రసం పీల్చే, కాండం తొలిచే పురుగులను నివారించగలమన్నారు. ప్రతి రైతు జిల్లేడు ద్రావణాన్ని తయారు చేసుకుని ఉంచుకోవాలని సూచించారు. సదస్సులో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కేశువ, సంజీవరావు, ఎంపీటీసీ సభ్యుడు గోవిందరావు పాల్గొన్నారు.

బాధితులకు అండగా వైఎస్సార్ బీమా

నరసన్నపేట: ప్రమాదాలు, సాధారణంగా కుటుంబ పెద్ద మరణిస్తే వారి కుటుంబాలకు వైఎస్సార్ బీమా అండగా నిలుస్తుందని మేజరు పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్ అన్నారు. పంచాయతీ పరిధిలోని జోగంపేట వీధికి చెందిన వాడాడ వెంకటరమణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈయన కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ. 5 లక్షలు పరిహారం మంజూరైంది. ఈ మొత్తాన్ని సర్పంచ్, వార్డు సభ్యులు కేసీహెచ్‌బీ గుప్తలు మృతుని భార్య సుకన్యకు శుక్రవారం అందించారు. ఎంపీటీసీ సభ్యుడు వైశ్యరాజు కేశవరాజు ఉన్నారు.

రోడ్డు నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపన

పొందూరు: ధర్మపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి స్పీకర్ తమ్మినేని సీతారాం శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ. 35 లక్షలతో రోడ్డును నిర్మించనున్నారు. ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పు రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి ఉన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

సారవకోట: కిడిమి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ప్రస్తుత సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. సన్మానం అందుకున్నవారిలో చిగురువలస లక్ష్మీనారాయణ, మామిడి తరుణ్‌కుమార్, పులిబంద గౌతమి, సవలాపురం జోజప్ప, వాబ చిన్నారావు, మార్పు అశోక్, కొల్లి కామేశ్వరరావు, లోకొండ భారతి ఉన్నారు. ఎంఈవోలు ఎంవీ రమణ, భూలక్ష్మి, ఉపాధ్యాయులు రావాడ యోగేశ్వరరావు, విశ్రాంతి ఉపాధ్యాయులు కొండాల చంద్రభూషణరావు, సర్పంచ్ రొక్కం దాసు పాల్గొన్నారు.

మతలబుపేటలో పోషణ మాసోత్సవం

సరుబుజ్జిలి: గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందజేస్తున్న టేక్‌హోమ్ రేషన్‌ను సక్రమంగా వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సరుబుజ్జిలి సెక్టార్ సూపర్‌వైజర్ రత్నాంజలి అన్నారు. మతలబుపేట గ్రామంలో శుక్రవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పశువైద్య సేవలు అందించాలి

పాతపట్నం: సంచార పశు వైద్య సేవలు పశుపోషకులకు అందేలా చర్యలు తీసుకోవాలని మొబైల్ పశువైద్య సిబ్బందిని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు మంచు కరుణాకరరావు ఆదేశించారు. పశువైద్య శాఖ ఏడీ కార్యాలయంలో సంచార పశువైద్యసేవలపై సిబ్బందితో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొబైల్ వాహనం రోజూ పది గ్రామాల్లో తప్పనిసరిగా పర్యటించి పశువులకు వైద్య సేవలు అందించాలన్నారు. వాహనంలో సరిపడా మందులు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. పశువైద్యులు అనిల్‌కుమార్, మౌనిక, హరీష్, మోహన్, విజయ్, కుమారి ఉన్నారు.